సాక్షి

డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

ఆదివారం । 17 । నవంబర్ । 2024



రూ.1,11,116 విరాళం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని నిత్యాన్నదాన ట్రస్టుకు కొప్పిశెట్టి వెంకట రమణ, కుటుంబ సభ్యులు (కాకినాడ) శనివారం రూ.1,11,116 విరాళం సమర్పించారు.




చర్చి, పాకల కూల్చివేత

కూటమి సర్కారు అరాచక పాలన సాగిస్తుంది. రాజుపాలెంలో చర్చి, మూడు పాకలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం విమర్శలకు తావిచ్చింది.

8లో

17 వేల క్యూసెక్కుల విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం సాయంత్రం 17,382 క్యూసెక్కుల గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి విడిచి పెట్టారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాలువకు వెయ్యి క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులుగా ఉంది.

న్యూస్‌రీల్

అంతర్వేదిలో భక్తుల రద్దీ



అంతర్వేదిలో స్వామివారి దర్శనానికి క్యూలో వెళుతున్న భక్తులు

సఖినేటిపల్లి: కార్తిక మాసం మూడో శనివారం సందర్భంగా అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో రద్దీ నెలకొంది. సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప, భవానీ మాలధారులు భారీగా తరలివచ్చారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలో భక్తులకు మంచినీటి సదుపాయాన్ని దేవస్థానం కల్పించింది. సుమారు పది వేల మంది నిత్యాన్నదాన పథకంలో భోజనం చేశారు.

జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు

అమలాపురం రూరల్: స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ అమలుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం సూపరింటెండెంట్ ఇంజినీర్ సీహెచ్‌ఎన్వీ కృష్ణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, జల్‌జీవన్ మిషన్ అమలుకు జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం కొత్తగా కమిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి కలెక్టర్ అధ్యక్షుడిగా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కార్యదర్శిగా, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీలు, నోడల్ అధికారులు సభ్యులుగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఐసీడీఎస్ పీడీ, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, భూగర్భ జలశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.

స్వామిని చూడగ.. మది మురవగా



అప్పనపల్లి బాలాజీ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామిని చూసిన భక్తులు పరవశించిపోయారు. పవిత్ర కార్తిక మాసం శనివారం కావడంతో ఆ క్షేత్రం కిక్కిరిసింది. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీబాల బాలాజీ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. గోశాలను సందర్శించి గోవులకు పూజ చేశారు. శ్రీలక్ష్మీనారాయణ హోమాన్ని దర్శించుకున్నారు. ధ్వజ స్తంభం వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. స్వామివారికి వివిధ సేవల ద్వారా రూ.3,16,263 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,23,100, నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.51,756 విరాళంగా వచ్చాయన్నారు.

భీమేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి



ఆలయంలో వేదాశీర్వచనం అందుకుంటున్న జస్టిస్ జయసూర్య, కుటుంబ సభ్యులు

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర హైకోర్టు జడ్జి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నయనాల జయసూర్య కుటుంబ సమేతంగా శనివారం ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈఓ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో వేద పండితుల వేదాశీర్వచనం అందుకున్నారు. వారికి స్వామివారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలను పండితులు అందజేశారు.

శృంగార వల్లభుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం: మండలంలోని తొలి తిరుపతిలో స్వయంభువుగా వెలసిన శృంగార వల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తిక మాసం.. అందునా స్వామివారికి ప్రీతికరమైన శనివారం కావడంతో వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పదవుల్లో తల దించుకుని..

- నామినేటెడ్‌లో జనసేనకు ఝలక్
- జిల్లాలో కార్పొరేషన్ చైర్మన్లు నిల్
- 16 కార్పొరేషన్లకు డైరెక్టర్ల ఎంపిక
- ఇందులో టీడీపీకి 14.. జనసేనకు రెండే
- పట్టభద్రుల ఎమ్మెల్సీకి కూడా టీడీపీ పోటీ



సాక్షి, అమలాపురం: నామినేటెడ్ పదవుల్లోనూ జనసేనకు ఝలక్ తగిలింది.. టీడీపీ విదిల్చే ఒకటి రెండు పదవులతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది.. గత ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసి రెండు అసెంబ్లీ స్థానాలను మాత్రమే సరిపెట్టుకున్న ఆ నేతలకు ఇప్పుడు జరుగుతున్న తంతు మింగుడు పడని అంశమైంది. పార్టీకి బలమున్న జిల్లాలో సైతం ప్రాధాన్యం దక్కకపోవడంపై వారికి ఆవేదన మిగుల్చుతోంది. నామినేటెడ్ పదవుల్లో సైతం తొక్కేయడంపై వారిని విస్తుపోయేలా చేస్తోంది.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను దశల వారీగా కేటాయిస్తుంది. ఇప్పటి వరకూ మూడు రెండు దఫాలుగా రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవులను భర్తీ చేసింది. ఇందులో టీడీపీకే అగ్రస్థానం దక్కింది. ఇప్పటి వరకూ జిల్లాకు ఒక్క కార్పొరేషన్ చైర్మన్ పదవి కూడా రాలేదు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లకు సంబంధించి మాత్రం డైరెక్టర్ల పదవుల్లో కొంతమందికి అవకాశం వచ్చింది. జనసేన నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా గుండుబోగుల పెదకాపు (రాజోలు), జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా శిరిగినీడి వెంకటేశ్వరరావు (పి.గన్నవరం) నియమితులయ్యారు. టీడీపీ నుంచి రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మోకా ఆనందసాగర్ (పి.గన్నవరం), శెట్టిబలిజ కార్పొరేషన్‌కు బొంతు గంగాధర్ అనే పెదబాబు (పి.గన్నవరం), కడలి వెంకటేశ్వరరావు (అమలాపురం), కేతా శ్రీను (కొత్తపేట), టీకుమూడి ఆర్.లక్ష్మణ్ (ముమ్మిడివరం), గుబ్బల శ్రీనివాస్ (రాజోలు), గూడాల జయబాబు (మండపేట), అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌కు లంకే భీమరాజు (అమలాపురం), ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు కంకటాల రామం (అమలాపురం), తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా గడి సత్యవతి (మండపేట), మాదిగ కార్పొరేషన్‌కు మందపల్లి చంద్రశేఖర్ (మండపేట), క్షత్రియ కార్పొరేషన్‌కు చిలువూరి వెంకట సత్యనారాయణరాజు (కొత్తపేట), దెందుకూరి సత్యనారాయణ రాజు (అమలాపురం), వెంకట సత్యనారాయణరాజు (పి.గన్నవరం)లను డైరెక్టర్లుగా నియమించారు. ఇలా జిల్లాలో మొత్తం పదహారు మందికి డైరెక్టర్ పదవులు వచ్చాయి. ఇందులో టీడీపీకి ఏకంగా 14 పదవులు రాగా, జనసేనకు కేవలం రెండు డైరెక్టర్ పదవులు మాత్రమే దక్కాయి.

అవకాశం రాక నీరుగారి..

జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అముడా) ఒకటి. దీనిపై జనసేన నాయకులతోపాటు టీడీపీలో కీలక నాయకులు ఆశలు పెట్టుకున్నారు. ఈ పదవి అమలాపురానికి చెందిన టీడీపీ నాయకుడు అల్లాడ స్వామినాయుడు (సోంబాబు)ను వరించింది. గతంలో అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చేసిన సోంబాబు తరువాత రాజకీయంగా చురుగ్గా లేరు. అయినా పదవి వెతుక్కుంటూ వచ్చింది. కానీ ఇదే పార్టీలో పలువురు సీనియర్లు ఐదేళ్లుగా సేవలందించినా వారిని పక్కనబెట్టారు. వారితో పాటు దీనిపై ఆశలు పెట్టుకున్న జనసేన నాయకులు అవకాశం రాకపోవడంతో నీరుగారిపోయారు.

పట్టభద్రుల అభ్యర్థి కూడా టీడీపీనే..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి సైతం కూటమి తరఫున టీడీపీకి చెందిన పేరాబత్తుల రాజశేఖర్‌ను సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ పొత్తు వల్ల జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జులు కొంతమంది ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ నుంచి తప్పుకొన్నారు. ఇలా కొత్తపేట నుంచి బండారు శ్రీనివాసరావు, మండపేట నుంచి వేగుళ్ల లీలాకృష్ణ, రామచంద్రపురం నుంచి పోలిశెట్టి చంద్రశేఖర్ వంటి వారున్నా పొత్తు ధర్మం అంటూ పక్కనబెట్టారు. ఇప్పుడు పట్టభద్రుల నుంచి పోటీ చేసే అవకాశం కల్పించకపోవడంతో వారు గుర్రుగా ఉన్నారు.

దొడ్డిదారిన కట్టబెట్టి..

ఊరంతా ఒకదారైతే ఉలిపిరి కట్టది మరోదారి అన్నట్టుగా ఉంది అమలాపురం నియోజకవర్గం పరిధిలో దేవస్థానాలకు ఇన్‌చార్జి చైర్మన్ల నియామకం. దేవస్థానాలకు చైర్మన్లను ఎంపిక చేసుకునే అవకాశం ఎమ్మెల్యేలకు ఉంది. అయినా ఇన్‌చార్జుల పేరుతో తమ వారికి దొడ్డిదారిన స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పదవులు కట్టబెడుతున్నారు. దేవస్థానాలకు ఇన్‌చార్జి చైర్మన్లుగా తనకు నచ్చిన పార్టీ వారిని నియమించుకుంటున్నారు. అమలాపురం శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి, సుబ్బాలమ్మ అమ్మవారు, చెన్నమల్లేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు ఇన్‌చార్జి చైర్మన్లను నియమించారు. ఇవన్నీ కూడా టీడీపీ ఖాతాలోకే వెళ్లాయి. కానీ మిత్రపక్షం జనసేనకు ఒక్కటి ఇవ్వలేదు.

అరకొర పదవులే..

కూటమి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు దక్కుతున్న అరకొర ప్రాధాన్యంపై జనసేన నాయకులు గుర్రుగా ఉన్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్‌లో ఉండే డైరెక్టర్లలో కేవలం రెండు మాత్రమే పార్టీకి కేటాయించడంపై ఆ నాయకులు మండిపడుతున్నారు. గత ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు కేవలం 21 మాత్రమే కేటాయించారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో నామినేటెడ్ పదవులు ఇస్తున్నారని వాపోతున్నారు. ఇలాగైతే మార్కెట్ యార్డులు, దేవస్థానం, ఇతర నామినేటెడ్ పదవుల్లో తాము పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'మిగిలిన ప్రాంతాలతో మాకు అనవసరం. కోనసీమలో మాకు పట్టు ఉంది. అటువంటి చోట మమ్మల్ని కేవలం రెండు అసెంబ్లీ స్థానాలకు పరిమితం చేశారు. ఐదు అసెంబ్లీలు, పార్లమెంట్ వాళ్లే తీసుకున్నారు. చివరకు కార్పొరేషన్ పదవుల్లో సైతం ఒకటి, రెండు డైరెక్టర్లకు పరిమితం చేయడం అన్యాయం' అని వారు వాపోతున్నారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో అటుంచి గోదావరి జిల్లాల్లో మరీ ముఖ్యంగా కోనసీమ జిల్లాలో పార్టీ క్యాడర్‌కు పదవుల్లో జరుగుతున్న అన్యాయంపై పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఒక అవగాహన అంటూ ఉందా? అని జనసేన క్యాడర్ నిలదీస్తోంది. 'ప్రభుత్వ కార్యక్రమాల్లో సైతం తమకు ప్రాధాన్యం లేకుండా టీడీపీ ఎమ్మెల్యేలు మమ్మల్ని అవమానిస్తున్నారు. ఇవన్నీ చెప్పుకుందామంటే ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీని పట్టించుకోరు. పైన పెద్దలకు చెబుదామంటే కలిసేందుకు అవకాశం ఇవ్వడం లేదని' జనసేన శ్రేణులు మదనపడుతున్నారు.

ఆర్టీసీలో సమయ పాలనకు ప్రాధాన్యం



సమయ పాలన మాసోత్సవాల్లో మాట్లాడుతున్న జిల్లా ప్రజా రవాణాధికారి శ్రీనివాసరావు

అమలాపురం రూరల్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ సమయ పాలనకు ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం నెల రోజుల పాటు జరిగే సమయ పాలన మాసోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. అమలాపురం డిపో గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పలు అంశాలు వివరించారు. బస్సులు సమయ పాలనకు వెళ్లడం ద్వారా ప్రయాణికులు సంతృప్తి చెంది సంస్థ ఆదాయం పెరుగుతుందన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు తమ విధులను సకాలంలో నిర్వహించాలన్నారు. బస్టాండ్ నుంచి బస్సులు టైమ్‌కు బయలు దేరడం, సకాలంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం చేయాలన్నారు. గ్యారేజ్ సిబ్బంది బస్సులు మంచి కండిషన్‌లో ఉండేలా చూడాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో డ్రైవర్ల సంతోషకార వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, మొదటి మూడు రోజులు ప్రతి డ్రైవర్‌తో చర్చించి బస్సుల్లో లోపాలను తెలుసుకొని మిగిలిన నాలుగు రోజుల్లో వాటిని సరిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి, ట్రాఫిక్ ఇన్‌చార్జి ప్రతిమాకుమారి, గ్యారేజ్ ఇన్‌చార్జి దేవి, ఓపీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ఎస్. వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరి కిటకిట

అన్నవరం: వేలాదిగా తరలివచ్చిన భక్తులతో రత్నగిరి శనివారం కిటకిటలాడింది. సత్యదేవుని సన్నిధికి భక్తులు ఉదయం నుంచీ తండోపతండాలుగా వచ్చారు. ఆలయ ప్రాంగణం, వ్రత మండపాలు, క్యూలు భక్తులతో నిండిపోయాయి. సాయంత్రం నాలుగు గంటల వరకూ భక్తుల రద్దీ కొనసాగింది. సుమారు 40 వేల మంది స్వామివారిని దర్శించుకున్నారు. వ్రతాలు 4,800 జరిగాయి. స్వామివారి నిత్య కల్యాణంలో రూ.1,116 చొప్పున టికెట్లు కొనుగోలు చేసి 27 మంది భక్తులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఇసుక సరఫరా

- ఆర్డీఓ శ్రీకర్
- మందపల్లి ర్యాంపు పరిశీలన

సాక్షి ఇంపాక్ట్



మందపల్లి ర్యాంపులో ఇసుక రవాణాపై ఆరా తీస్తున్న ఆర్డీఓ శ్రీకర్

కొత్తపేట: మందపల్లి ర్యాంపులో నిబంధనల మేరకు ఇసుక సరఫరా చేయాలని ఆర్డీఓ పి.శ్రీకర్ ఆదేశించారు. స్థానిక వినియోగదారుల అవసరాల దృష్ట్యా ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి అధికారులు ఇచ్చిన అనుమతులను ఆసరాగా చేసుకుని అధికార పార్టీ నాయకులు ఇసుక అక్రమ తరలింపుపై ఈ నెల 14న 'సాక్షి' దినపత్రికలో 'లోకల్ మాటున లూటీ' శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు రోజులు మండల, గ్రామ స్థాయి అధికారులు ఇసుక సరఫరాను పర్యవేక్షించారు. శనివారం సాయంత్రం మందపల్లి ఇసుక ర్యాంపును ఆర్డీఓ శ్రీకర్ రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న జట్టు కూలీలు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ర్యాంపు నుంచి ఇసుక కావాల్సిన వారు స్థానిక గ్రామ సచివాలయంలో తెలియజేసి, సాండ్ పోర్టల్ నందు జారీ చేస్తున్న రసీదు పొందిన తరువాత మాత్రమే ఇసుక తీసుకువెళ్లడానికి అనుమతించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మార్గదర్శకాలు పాటిస్తూ ఇసుకను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాంపును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ వై.రాంబాబు, ఆర్ఐ పి.రవిశంకర్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉంటే సచివాలయాల రసీదులు లేకుండా, అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో వ్యాపారులు ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

పచ్చ పీతల హేచరీ ఏర్పాటుకు చర్యలు



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం రూరల్: కాట్రేనికోన మండలం చిర్రయానంలో ఐదెకరాల విస్తీర్ణంలో పచ్చ పీతల హేచరీ, ఆ సీడ్ నర్సరీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ టి.డోలాశంకర్, యునైటెడ్ నేషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రతినిధి సుదీప్‌లతో కలసి సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చిర్రయానంలో పచ్చ పీతల హేచరీ ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఇటువంటి పచ్చ పీతల హేచరీ కేవలం తమిళనాడులోనే ఉందన్నారు.

రెండో యూనిట్‌గా చిర్రయానంలో ప్రభుత్వ రంగ హేచరీ ఏర్పాటుకు అవకాశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి బృందం వచ్చిందన్నారు. సుమారు రూ.2.75 కోట్ల అంచనాతో పచ్చ పీతల హేచరీ, సీడ్ నర్సరీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయ ఉన్నతాధికారి ఉష, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి ఎంవీ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు దరఖాస్తులు

జిల్లాలో ఈ నెల ఆరో తేదీ వరకు 63 వేల మంది పట్టభద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నారని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో పట్టభద్రుల ఓటరు జాబితా ప్రచురణకు సంబంధించిన పురోగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 23న ముసాయిదా జాబితాను ప్రచురిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 కిలోమీటర్ల పరిధి లోపల 750 మంది ఓటర్లు మించకుండా 95 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ముంపు నివారణకు లైడర్ సర్వే

జిల్లాలో కోస్తా తీరం వెంబడి డ్రైనేజీలు, సముద్రంతో పంట పొలాలకు ముంపు బెడద నివారణకు అధ్యయనం చేసేందుకు డ్రోన్ టెక్నాలజీతో లైడర్ సర్వే చేస్తున్నట్లు కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ పూర్వపు, ప్రస్తుత డ్రైనేజీల స్థితిగతులు, సముద్రపు ముంపు భౌగోళిక స్థితిగతులు, గ్లోబల్ వార్మింగ్ శాస్త్రీయ కారణాల వంటి వ్యత్యాసాలను బేరీజు వేసి పంటలకు ముంపు బెడద లేకుండా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లో ఇటువంటి సర్వే చేశారని, ఆ డేటాను పరిగణనలోకి తీసుకోవాలని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక సర్వేయర్ సుందర్‌రావుకు కలెక్టర్ తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా అధికారిక సర్వేయర్ సుందర్రావు, ఆర్కిటెక్ కిరణ్, జిల్లా డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్‌వీపీ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



ఆహారం.. ఆరోగ్యం


కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది


ఎరువుల తయారీలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

పాడి-పంట

- ప్రకృతి సాగుతో మేలైన ఉత్పత్తులు
- తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం
- క్రమేపీ పెరుగుతున్న సాగు విస్తీర్ణం

కొత్తపేట: జీవన శైలి మారింది.. ఆహార అలవాట్లు మారాయి.. దీనికి తోడు అనారోగ్య సమస్యలూ అధికమయ్యాయి. మనం తీసుకునే ఆహారాన్ని అధిక ఎరువులు, పురుగు మందులతో సాగు చేయడంతో వ్యాధుల కారకంగా మారుతున్నాయి.. ఈ నేపథ్యంలో ప్రకృతి సాగుకు ప్రాధాన్యం పెరిగింది. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో రసాయన రహిత విధానాలకు ఆదరణ వచ్చింది. దీనిపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆ మేరకు అధికారులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. సేంద్రియ ఎరువులు, చీడపీడల నివారణకు వినియోగించే కషాయాల తయరీపై అవగాహన కల్పిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో 1,03,251 మంది రైతులు ఉన్నారు. వీరు మొత్తం 1,06,030 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. 50 శాతం మంది పూర్తిగా రసాయనిక, పురుగు మందులను వినియోగిస్తున్నారు. మరో సగం మంది ప్రకృతి వ్యవసాయ విధానంతో పాటు రసాయన ఎరువులను వాడుతున్నారు. మూడు జిల్లాల్లో పూర్తిగా ప్రకృతి సేద్యాన్ని 21,417 ఎకరాల్లో 20,983 మంది రైతులు చేస్తున్నారు. దీనివల్ల పెట్టుబడి గణనీయంగా తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. ఉదాహరణకు రసాయనిక సాగులో ఎరువులు, పురుగు మందులకు సుమారు రూ.15 వేలు ఖర్చయితే.. ప్రకృతి వ్యవసాయంలో సుమారు రూ.4 వేలు మాత్రమే అవుతోంది.

డాక్టర్ వైఎస్ హయాంలోనే..

ప్రకృతి వ్యవసాయ విభాగం 2008లో ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకుంది. ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తులను పండించేలా రైతులను చైతన్యవంతులను చేయాలనే లక్ష్యంతో అప్పట్లో నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ (ఎన్‌పీఎం) ఆవిర్భవించింది. 2015లో రైతు సాధికార సంస్థగా మారి, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం- జెడ్‌బీఎన్ఎఫ్)గా మార్పు చెందింది. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ సంస్థను మరిన్ని సౌకర్యాలు, ప్రయోజనకర పథకాలతో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్)గా అభివృద్ధి చేసింది. క్షేత్ర స్థాయిలో ప్రకృతి సేద్యం పట్ల రైతులను చైతన్యవంతులను చేయడానికి మెంటర్లు, ఫార్మర్ సైంటిస్టులు, మోడల్ మేకర్‌లను తయారు చేయడానికి 2022లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కడప జిల్లా పులివెందులలో ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఆగ్రో ఎకోలజీ అండ్ రీసర్చ్ అండ్ లెర్నింగ్ (ఐజీజీఏఏఆర్ఎల్)ను ఏర్పాటు చేసింది.

సహజ ఎరువులు, కషాయాలతోనే...

ప్రకృతి సాగుకు సహజంగా లభించే పదార్థాలు, ద్రవాలతో తయారు చేసిన ఎరువులు, క్రిమిసంహారక కషాయాలను వినియోగిస్తున్నారు. రసాయనిక ఎరువుల కంటే ఇవి తక్కువ ఖర్చు అవుతోంది. ఆవు పేడ, గోమూత్రం, బెల్లం, శెనగపిండి వంటి పదార్థాలతో ఘన, ద్రవ, జీవామృతం తయారు చేస్తున్నారు. పంటలపై ఆశించే పురుగులు, చీడపీడల నివారణకు పురుగు మందుల స్థానంలో నీటిని కలిపి తయారు చేసిన ద్రవ జీవామృతాన్ని వినియోగిస్తున్నారు. వరిలో అగ్గి తెగులు, సుడిదోమ, వైరస్ నివారణకు పేడ కషాయం, పురుగుల నివారణకు అగ్నిఅస్త్రం వంటి కషాయాలను వినియోగిస్తున్నారు. ప్రకృతి సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. ఆకుకూరలు, కూరగాయలు, బొప్పాయి, అరటి, వరి తదితర పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నారు.

పచ్చదనం నింపేందుకు..



సాగు భూముల్లో 365 రోజులు ఏదో ఒక వ్యవసాయ, ఉద్యాన పంటలతో పచ్చదనం కొనసాగడమే ప్రకృతి వ్యవసాయ విభాగం లక్ష్యం. క్రమేపి రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించి, ఘన, ద్రవ, కషాయాల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి రైతులూ ప్రాధాన్యం ఇస్తున్నారు.

–జి.ఎలియాజర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ప్రకృతి వ్యవసాయం

చైతన్యవంతులను చేస్తున్నాం



ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చు. జీవన ఎరువులు, కషాయాలు తయారీపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. రైతులను చైతన్యవంతులను చేస్తున్నాం. ప్రతి ఏడాదీ సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ప్రకృతి సేద్యంలో పండించిన ఉత్పత్తుల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

–కముజు అరుణకుమారి, ఫార్మర్ సైంటిస్టు, బిళ్లకుర్రు

శ్రీనివాసా.. శ్రీవేంకటేశా


ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి


ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

- భక్తులతో పోటెత్తిన వాడపల్లి

ఆత్రేయపురం: గోవిందా.. హరి గోవిందా నామస్మరణ మార్మోగింది. కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం కార్తిక మాసం శనివారం సందర్భంగా కిక్కిరిసింది. ఉదయం స్వామివారిని వేదపండితులు, అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. తొలుత సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం తదితర పూజాదికాలు చేశారు. ఏడు శనివారాల నోము ఆచరించిన భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు కాలినడకన వచ్చారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో వేలాది మందికి అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 45 వేల నుంచి 50 వేల మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా మధ్యాహ్నం 3 గంటల వరకూ సుమారు రూ.36,66449 ఆదాయం సమకూరింది. దేవదాయ ధర్మదాయ డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ నల్లం సూర్య చక్రధర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయం, ఆత్రేయపురం లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రద్దీ నెలకొంది. ఎస్సై ఎస్.రాము ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

పెరవలి: ఓ ప్రైవేట్ ట్రావెల్‌బస్సు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పెరవలి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నల్లాకుల వారిపాలేనికి చెందిన నల్లాకుల వెంకట నర్సయ్య (48) టీ తాగటానికి అక్కడి జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా తణుకు నుంచి రావులపాలెం వైపు వెళ్తున్న మైత్రీ ట్రావెల్ బస్సు ఢీకొంది. దీంతో వెంకట నర్సయ్య ఎగిరి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి వచ్చిన భార్య కనకదుర్గ, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు.

బాలికపై లైంగిక దాడి

చాగల్లు: తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం దారవరం గ్రామంలో ఓ బాలిక (14)పై వరుసకు మేనమామ అయిన యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివీ.. భర్తతో మనస్పర్థలు రావడంతో బాలిక తల్లి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లింది. దీంతో ఆ బాలిక పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పట్టింపాలెంలో అమ్మమ్మ వద్ద బంధువుల సంరక్షణలో ఉండి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలోని బాలికల వసతి గృహంలో చదువుకుంటోంది. ఆ బాలిక ఆధార్ కార్డులో మార్పుల కోసం పట్టిపాలెం తీసుకుని వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన వరుసకు మేనమామ అయిన సనమండ్ర కమల్ ఈ నెల 14న ఆ బాలిక వద్దకు వెళ్లాడు. బాలికను తన మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని పట్టింపాలెం కాకుండా చాగల్లు మండలం దారవరంలోని తన అమ్మమ్మ ఇంటికి తీసుకుని వెళ్లాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో బాలికపై కుమార్ లైంగిక దాడి చేశాడు. విషయం ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడు. అనంతరం అక్కడి నుంచి పట్టిపాలెం వెళ్లారు. అక్కడ కడుపు నొప్పి రావడంతో బాలిక తన అమ్మమ్మకు దారవరంలో జరిగిన లైంగిక దాడి గురించి చెప్పింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. బాధిత బాలికను పోలీసులు శుక్రవారం నిడదవోలు ప్రభుత్వాస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. లైంగిక దాడికి పాల్పడిన కమల్‌పై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె.నరేంద్ర తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా: వ్యక్తి మృతి

రౌతులపూడి: ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బంగారయ్యపేట గ్రామానికి చెందిన పబ్బిరెడ్డి శ్రీను (40) శనివారం ఉదయం గ్రామ శివారున ఉన్న ఇటుకల బట్టీలో మట్టిని దమ్ము చేసే పనికి వెళ్లాడు. ట్రాక్టర్‌తో మట్టిని శ్రీను దమ్ము చేస్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది. మట్టిలో కూరుకుపోయిన శ్రీను ఛాతిపై ట్రాక్టర్ పడి ఊపిరి ఆడకపోవటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేస్తామని రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

యువతి అదృశ్యం

కోటనందూరు: యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. ఆ వివరాల్లోకి వెళ్తే.. తుని మండలం ఎస్.వెంకటనగరం గ్రామానికి చెందిన కోరకంటి విమల (22) స్థానిక రెయిన్‌బో ఫ్యాషన్ బొటిక్ లేడీస్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతుంది. రోజూ మాదిరిగానే శుక్రవారం శిక్షణకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. పరిసర ప్రాంతాలు, బంధువుల ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తండ్రి సింహాచలం శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ముమ్మిడివరం: మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. ముమ్మిడివరం నగర పంచాయతీ తిల్లమ్మచెరువుకు చెందిన మెల్లం సాయిబాబు (33) అతని స్నేహితుడికి రూ.15 లక్షలు అప్పు ఇప్పించాడు. ఆ అప్పునకు సంబంధించి సాయిబాబు షూరిటీగా ఉన్నాడు. తీసుకున్న అప్పు చెల్లించాలని సాయిబాబు పదేపదే అడిగినా తనకు సంబంధం లేదని అవతలి వ్యక్తి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పది రోజులుగా తీవ్ర మనస్తాపానికి గురై 14వ తేదీ రాత్రి అప్పు తీసుకున్న వ్యక్తి ఇంటి వద్ద సాయిబాబు గడ్డి మందు తాగాడు. దీంతో అతనిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలో మునిగి వృద్ధుడి మృతి

ఐ.పోలవరం: గోదావరిలో స్నానానికి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందాడు. ముమ్మిడివరం నగర పంచాయతీ క్రాప చింతలపూడికి చెందిన మాదాల వెంకటేశ్వరరావు (57) గురువారం మురమళ్లలో గోదావరిలో స్నానానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. అతని మృతదేహం శనివారం ముమ్మిడివరం మండలం అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిలంక వద్ద గోదావరిలో లభ్యమైంది. వెంకటేశ్వరరావుకు భార్య కన్యకాపరమేశ్వరి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్లుప్తంగా

24 నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

అమలాపురం టౌన్: కాట్రేనికోన మండలం చిలకమ్మ చెరువు గ్రామంలో ఈ నెల 24, 25 తేదీల్లో డే అండ్ నైట్ ఫ్రెండ్స్ స్టేట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్టేట్ వాలీబాల్ క్రీడాకారుడు, టోర్నమెంట్ నిర్వాహకుడు మోర్తా ప్రతిష్ట తెలిపారు. ఈ మేరకు ఆయన అమలాపురంలో శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టోర్నమెంట్ సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి జిల్లా స్థాయి జట్లు ఇక్కడకు వచ్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటనున్నాయని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు, షీల్డ్‌లు అందజేస్తామని వివరించారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా సంబరాల్లో క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అండర్–19 హాకీ పోటీలు ప్రారంభం


అంతర్ జిల్లాల హాకీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): పాఠశాల క్రీడా సమాఖ్య అండర్–14, 17 ఆధ్వర్యంలో అండర్–19 ఎస్‌జీఎఫ్‌ఐ అంతర్ జిల్లాల హాకీ పోటీలు శనివారం కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎస్‌జీఎఫ్‌ఐ అండర్–14, 17 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.జార్జి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అనంతరం హోరాహోరీగా పోటీలు జరిగాయి. గౌరవ అతిథిగా డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్, డీవైఈఓ ఎన్.వెంకటేశ్వరరావు, ఎస్‌జీఎఫ్‌ఐ సంయుక్త కార్యదర్శులు సునీల్, పరశురాం, జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు రవిరాజు, సూరిబాబు, సురేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్చి, పాకల కూల్చివేత


రాజుపాలెంలో కూల్చివేసిన పాకలను పరిశీలిస్తున్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

- రాజుపాలెంలో దారుణం
- ప్రభుత్వ కక్ష సాధింపేనని బాధితుల ఆరోపణ

పెదపూడి: కూటమి సర్కార్ అరాచక పాలన కొనసాగుతూనే ఉంది. కాకినాడ జిల్లా పెదపూడి మండలం రాజుపాలెం గ్రామంలో 3 పశువుల పాకలను, ఒక చర్చిని అధికారులు కూల్చివేశారు. పశువుల పాకల యజమానులు కర్రి చంద్రరావు, నల్లా వీర వెంకట రమణ, గంజా సూర్యానారాయణ, చర్చి ప్రతినిధి గంపల ఆనందబాబు, గ్రామ మాజీ సర్పంచ్ నాగుమళ్ల వీరభద్రరావు ఈ వివరాలను మీడియాకు తెలిపారు. గ్రామంలో తామంతా 50 ఏళ్లుగా పశువుల పాకలు వేసుకుని సుమారు 20 నుంచి 30 పశువులను మేపుతున్నామని చెప్పారు. అలాగే చర్చి కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఆ స్థలాలకు ప్రభుత్వం నుంచి చాలా కాలం కిందటే పట్టాలు పొందామని, పన్నులు చెల్లిస్తున్నామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తాము వైఎస్సార్ సీపీ సానుభూతి పరులమంటూ.. ఎటువంటి కారణం చెప్పకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఆర్అండ్‌బీ ఏఈ బి.లోవరాజు, తహసీల్దార్ సీతాపతి పోలీసులు కలిసి సుమారు 30 మంది అధికారులు శనివారం ఉదయం 5 గంటలకే వచ్చారని చెప్పారు. జేసీబీతో పాకలను, చర్చిని ఒక్కసారిగా నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలను బయటకు తీసుకురాక ముందే దౌర్జన్యంగా పాకలు, చర్చిని కూల్చివేశారని చెప్పారు. కేవలం కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ దారుణానికి ఒడిగట్టారన్నారు. కాగా, నిబంధనల ప్రకారమే ఆక్రమణలు తొలగించామని ఆర్అండ్‌బీ ఏఈ లోవరాజు సమాధానమిచ్చారు.

పెచ్చుమీరిన దౌర్జన్యాలు : కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలు పెచ్చుమీరాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మండిపడ్డారు. రాజుపాలెంలో తొలగించిన పశువుల పాకలు, చర్చి ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేస్తున్న దౌర్జన్యాలకు ఇది మరో నిదర్శనమన్నారు. పేదలు సుమారు 50 ఏళ్లుగా పాకలు వేసుకుని పశువులను మేపుతున్నారన్నారు. వారికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టా ఉందని, పన్ను చెల్లిస్తున్నారన్నారు. దీనికి అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమన్నారు. వైఎస్సార్ సీపీ సానుభూతి పరులను ఇబ్బంది పాల్జేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఏవిధంగా దౌర్జన్యకాండను ప్రోత్సహిస్తున్నారో అంతా చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో దీని ఫలితాన్ని వారు చూస్తారని హెచ్చరించారు. పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, నాయకుడు సుందరపల్లి వీరభద్రం తదితరులు ఉన్నారు.

విమానాశ్రయం మాకొద్దు

భూములు ఇచ్చేది లేదన్న రైతులు

తుని రూరల్: తమ గ్రామాల్లో విమానాశ్రయం వద్దని, భూములు ఇచ్చేదిలేదని అన్నవరం, బెండపూడి, పీఈ చిన్నయ్యపాలెం గ్రామాలకు చెందిన రైతులు తేల్చిచెప్పారు. ఈ మూడు గ్రామాలకు చెందిన రైతులు సంఘంగా ఏర్పడి శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడికి వినతిపత్రం అందజేశారు. తుని మండలం తేటగుంటలోని తన క్యాంపు కార్యాలయంలో యనమలను రైతులతో పోరాట సమితి ప్రతినిధులు కలసి తమ సమస్యలను లిఖిత పూర్వకంగా తెలిపారు. పుష్కర కాలువ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ, 16వ నంబరు జాతీయ రహదారి విస్తరణకు తమ భూములను ఇప్పటికే ఇచ్చామన్నారు. ఈ గ్రామాల్లో ఎకరా, అరెకరా భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు జీవనం సాగిస్తున్నట్టు పేర్కొన్నారు. విమానాశ్రయానికి భూ సేకరణ పేరుతో ఉన్న కాస్త భూములను లాగేసుకుంటే తాము జీవించేది ఎలాగని వాపోయారు. రైతులు, రైతు కూలీల జీవనాధారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. విమానాశ్రయం వద్దని, తమ జీవనాధారమైన భూములను ఇవ్వబోమని రైతులు పేర్కొన్నారు. రైతుల డిమాండ్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హామీ ఇచ్చినట్టు రైతు ప్రతినిధులు తెలిపారు. మాజీ సర్పంచ్ సాధనాల నూకరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు కొంగర విశాలాక్షి, గొంతిన వరలక్ష్మి, రైతు సంఘ అధ్యక్షుడు పాలచర్ల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి రాయవరపు ఆనంద్, ఉపాధ్యక్షుడు గొంతిన నాగేశ్వరరావు, తంగేళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి యనమలకు వినతిపత్రం అందజేసిన విమానాశ్రయ వ్యతిరేక రైతు సంఘం ప్రతినిధులు

దోపిడీ కేసులో ఇద్దరి అరెస్ట్

గోపాలపురం: మండలంలోని దొండపూడి పంచాయతీ పరిధి సాగిపాడు గ్రామంలో ఈ నెల 2న తల్లీ కుమార్తెలను కట్టేసి దాడి చేసి, తర్వాత దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసినట్లు సీఐ బి.నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. సాగిపాడు గ్రామ శివారులోని ఇంట్లో మిడిపాటి శారద, ఆమె తల్లి గరిమెళ్ల సూర్యకాంతం ఉండగా ఇద్దరు వ్యక్తులు ముసుగులు ధరించి ఇంట్లోకి ప్రవేశించారు. ఇనుపరాడ్లతో వచ్చిన వారు తల్లీకుమార్తెల తలలు, చేతులపైనా విచక్షణా రహితంగా దాడిచేశారు. వారి నుంచి 40 కాసుల బంగారం, వెండి ఆభరణాలు, రూ.3.50 లక్షలు దోచుకుపోయారు. ఈ ఘటనలో నిందితులు కామవరపుకోట మండలం కొండగూడేనికి చెందిన చీకట్ల సతీష్, రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరుకు చెందిన షేక్ అబ్దుల్ బాదుల్లా షరీఫ్, వీరికి సహకరించిన గోపాలపురం మండలం తొక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నక్కా కిశోర్‌బాబులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.2.70 లక్షలు, 40 కాసుల బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసు ఛేదించిన ఎస్సై కర్రి సతీష్‌కుమార్, సిబ్బందిని సీఐ అభినందించారు.


గోపాలపురంలో నిందితులు, నగదును చూపుతున్న సీఐ, పోలీసులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

REAL ESTATE

- సామర్లకోట-పెద్దాపురం హైవే మీద 5.5 ఎకరాలు షెడ్, మండపేట కలువపువ్వు సెంటర్ దగ్గరలో బిల్డింగ్, కాకినాడ వెంకటనగర్, వల్లంరాజు నగర్‌లో 2 స్థలములు అమ్మకమునకు కలవు. ✆ : 95500 58067 [R-2225]
- కమర్షియల్, రెసిడెన్షియల్ స్థలములు అమ్మకము, కొనుగోలు, కాకినాడ, కృష్ణనగర్, త్యాగరాజనగర్, శాస్త్రినగర్, వి.ఎస్.లక్ష్మి కాలేజీ మెయిన్‌రోడ్ కూడలిలో పెట్రోల్ బంకుకు అనువైన స్థలము, రాజేశ్వరి నగర్‌లో బిల్డింగ్ కలదు. సంప్ర॥ పి.ఎ.స్వామి, ✆ : 98481 07949 [R-87]

GODOWN FOR SALE

- కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥ అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-2220]

FLAT FOR SALE

- కాకినాడ సిటీ మరియు రూరల్ ఏరియాలో గృహప్రవేశానికి రెడీగా 2 BHK / 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ & బిల్డింగ్స్ & కుడా (KUDA) అప్రూవ్ సైట్స్. 95537 60489. [C-800037]
- రాజమండ్రి ఆర్.టి.సి కాంప్లెక్స్ దగ్గర జియో పెట్రోల్ బంక్ వెనుక శ్రీకృష్ణ మేన్షన్‌లో W/F, 1250 Sft, Flat No:FF1, 3BHK Flat, 5th Floor, ఫుల్లీ ఫర్నిష్డ్‌తో అమ్మకం సంప్ర: 9391929995, 9323792922 [C-800041]

LAND FOR SALE

- కాకినాడ నుండి సామర్లకోట ADB రోడ్‌ను ఆనుకుని ఉన్న 10 ఎకరాల వ్యవసాయ భూమి మరియు గొర్రిపాలెం మెయిన్‌రోడ్ ఆనుకుని ఉన్న 5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలవు. బ్రోకర్ ✆ : 97003 23239 [R-1260828]

PLOT FOR SALE

- రాజమండ్రి, నారాయణపురంలో KSN Indoor స్టేడియం దగ్గర North Facing 500 Sq Yards అమ్మకమునకు కలదు. Contact : Phone/Whats App - 80748 57055 [R-2226]
- DTCP అప్రూవ్డ్ 248 Sq.yds (36x62) వెస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. 40 ఫీట్ రోడ్, 3 ఫేస్ కరెంట్ లైన్ ఉన్నది. పెద్దాపురం, MR కాలేజి ప్రక్కన, సుధా కాలనీ, విద్యానిధి స్కూల్ దగ్గర. సెల్ : 98914 63021 [V- 2724]
- ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ 450 చ.గ (54X75), పోలీస్ క్వార్టర్స్ వెనుక రాజమండ్రి. క్లియర్ టైటిల్. ఇమ్మిడియట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 8008644475 [HA-14755]

TO-LET

- Commercial Building for Rent: Ground Floor 285 sft. (carpet area) + Parking 800 Sft. First Floor 960 sft. (carpet area), Second Floor 960 Sft. (carpet area) for rent at D.No.7-3-6, Velamurivari St, Ramarao peta, Kakinada. ✆ : 95818 88999, 95812 26563 [R-2224]

Wanted

- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు, టెలికాలర్స్, ఏజెంట్ (or) సూపర్‌వైజర్స్ కావలెను. పార్ట్/ఫుల్‌టైమ్, శాలరీ 8000 నుండి 15,000/- వరకు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఆందరూ అర్హులే. ✆ : 91543 05592 [R-1260829]
- ప్రముఖ విద్యాసంస్థ, శాంతినగర్, కాకినాడ నందు 3rd class నుండి 10వ తరగతి వరకు Only Telugu & Social Studies బోధించుటకు టీచర్లు కావలెను. ✆ : 95026 35557, 95814 21222 [R-2223]
- Wanted Ent Surgeon, DMOS, OT Technicians ICU Nurses for Sriram Multi Super Speciality Hospital, Ongole. A.P. Cont. ✆ 98495 95190, 98494 12052 [O-793934]
- రాజమండ్రిలోని ప్రముఖ ఆఫీస్ నందు పని చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం వున్నవారికి ప్రాధాన్యత. Bike Must. Cont: 9390916550, 7569756990 [G-782871]
- ప్రముఖ కంపెనీలో లోన్స్ ప్రమోట్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ : 62817 92982 [R-1260827]
- మెకానిక్స్, హెల్పర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, జీతము : 12,000/- నుండి 20,000/- వరకు శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ వద్ద, మెయిన్ రోడ్, కాకినాడ [R-69]
- కేంద్ర ప్రభుత్వ సంస్థ నందు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను.డిగ్రీ చదివిన అభ్యర్థులు కావలెను,అన్ని రకాల ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలకు.99499 42245. [T-2385]
- కాకినాడ సర్పవరం జంక్షన్ వద్ద ఫుడ్ సెంటర్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, జ్యూస్ బాయ్, గూడ్స్ ఆటో డ్రైవరు, గుమస్తా, సేల్స్ M/F, పొలంలో పనిచేయుటకు ఆడ, మగ జంట కావలెను. సంప్ర॥ 99493 43008 [R-2221]
- అన్‌లోడర్స్ పురుషులు కావలెను. 8 గం॥ డ్యూటీ. Age: 25-45 years, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం+ESI+EPF కలవు. 9100028528, 7396128206 [G-1902]
- త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [SCA24000627]
- హైదరాబాద్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయడానికి లేడీ వంట మనిషి కావలెను. మంచి జీతము, రూము+భోజనం ఫ్రీ. Ph: 9700699996, 9866255412 [HA-887]
- షిరిడి సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14774]
- ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253919]
- కష్టలేనీస్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు, ఫ్రీరూమ్ + భోజనం. Hyd. Ph: 6309020999 [HA-99057]
- కంబాలచెరువు, దానవయ్యపేట A.V. Appa Rao Road, పనిచేయుటకు House Keeping, Drivers, Office Boys, బాత్రూమ్ వాషింగ్, సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్ కావలెను. ఫోన్ : 77801 96699 [V- 823888]
- Wanted Male Batch Incharges Qualification Any Degree Age Limit: 25 to 45 years, Salary: 15000/- to 18000/- Female Hostel Warden Age Limit: 25 to 35. Salary: 12000/-. Location: Rajahmundry. Contact 92487 33370 [G-5747]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం: 99516 02838
తుని, జగ్గంపేట, యానాం: 90109 67896
అమలాపురం, ముమ్మిడివరం: 97053 47414
పి.గన్నవరం: 97057 49718, రాజోలు: 97053 45456
మండపేట: 99516 02941
రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010